ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భిక్షమయ్య

మిర్యాలగూడ, మార్చి 21 : కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో మండలంలోని యాద్గార్‌పల్లిలో వారం రోజులుగా నిర్వహిస్తున్న శీతాకాల ప్రత్యేక శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ భిక్షమయ్య మాట్లాడుతూ... వలంటీర్లు గ్రామంలోని వీధులను, పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయడంతోపాటు గ్రామంలోని కంపచెట్లను తొలగించినట్లు తెలిపారు. అలాగే ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారని, వైద్య శిబిరం ఏర్పాటు చేశారని, క్షయవ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారని చెప్పారు. విద్య, ఉపాధి లేని యువతపై సర్వే చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాంరెడ్డి, పీడీ ఫ్రాన్సిస్, ఎగ్జామినేషన్ కో ఆర్డినేటర్ నరేశ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్, జడ్పీ హైస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుఉ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం : నర్సింహ

కరాటేలో బాలికలకు శిక్షణ ఇస్తున్న కరాటే మాస్టర్ శ్రీనివాస్

నిడమనూరు, మార్చి 21 : మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో దోహదం చేస్తుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ అన్నారు. కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కరాటే శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు కరాటే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు గొల్లపల్లి అఖిల్, పీడీ నాగలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

అనుముల శ్రీనివాస్‌కు కీర్తి పురస్కారం

కీర్తి పురస్కారం అందుకుంటున్న అనుముల శ్రీనివాస్

చిట్యాల, మార్చి 21: 19 ఏండ్లుగా ఉభయ రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు విశేష కృషి చేసినందుకుగానూ మండలంలోని గుండ్రాంపల్లికి చెందిన అనుముల శ్రీనివాస్‌కు అయ్యంకి వెంకటరమణయ్య స్మారక పురస్కారం పేరున ఇచ్చే కీర్తి పురస్కారాన్ని గురువారం హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ప్రదానం చేశారు. ప్రశంసా పత్రంతో పాటు రూ.5,116 చెక్కును అందజేసి సత్కరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పురస్కారాన్ని తన గ్రామానికి అంకితమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జ్యుడిషియల్ డైరెక్టర్ మంగారి రమేశ్ , ఉప కులపతి తంగడ కిషన్‌రావు, బట్టు రమేశ్ పాల్గొన్నారు.

సజావుగా పదో తరగతి ఇంగ్లిష్ పరీక్ష

రామగిరి, మార్చి 21 : పదో తరగతి వార్షిక పరీక్షలో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా తృతీయ భాష ఇంగ్లిష్ పరీక్ష సజావుగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా 109 పరీక్ష కేంద్రాల్లో 19,563 మంది విద్యార్థులకుగానూ 19,207 మంది హాజరుకాగా 56 మంది గైర్హాజరైనట్లు డీఈఓ భిక్షపతి వెల్లడించారు. కాగా, 9 పరీక్ష కేంద్రాలను డీఈఓ, 41 పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేసినట్లు తెలిపారు.

బి.అన్నారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మిర్యాలగూడ రూరల్, మార్చి 21 : మండలంలోని జప్తివీరప్పగూడెంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఎంపీటీసీ వంకాయలపాటి రత్నకుమారీ చలపతిరావు గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వెంకట్రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

చరిత్రను వక్రీకరించిన రజాకార్‌ను నిలిపివేయాలి

- సీపీఎం మండల కార్యదర్శి వినోద్‌నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

దామరచర్ల, మార్చి 21 : చరిత్రను వక్రీకరించి అవాస్తవాలను చిత్రీకరించి సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా నిర్మించిన రజాకార్ చిత్రాన్ని నిలిపివేయాలనీ సీపీఎం మండల కార్యదర్శి వినోద్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల విడుదలైన రజాకార్ చిత్రంలో వీరతెలంగాణ, విప్లవ సాయుధ రైతాంగ పోరాటాలను వాస్తవికంగా కాకుండా పూర్తిగా వక్రీకరించి అన్నికులాల అమరులను కించపర్చేలా, మతాల మధ్య చిచ్చుపెట్టేలా తీసినట్లు తెలిపారు. సమాజానికి తప్పుడు సమాచారం అందించే ఈ సినిమాను వెంటనే సెన్సార్‌బోర్డు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు పాపానాయక్, దయానంద్, ఎర్రానాయక్, కోటి రెడ్డి, సుభాని, గోపి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

PLOT FOR SALE
★హైదరాబాద్ @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Ph: 9666607146.
NT-2326

PLOT FOR SALE
★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్
విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభతరం మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా॥ దర్వేపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | కొత్తపల్లి : 9182777630

ఒక్కో పోస్టుకు రూ.2 లక్షలు..!

- బీసీ గురుకులాల్లో అర్హత లేని వారికి ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగాలు
- స్థానిక అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీకి సంబంధం లేకుండా నియామకాలు
- ప్రిన్సిపాళ్లతో కుమ్మక్కై ఆర్సీఓ భర్తీ చేశారని ఆరోపణలు
- చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల వినతి

నల్లగొండలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల

నల్లగొండ, మార్చి 21 : అర్హత లేని వారికి అవుట్ సోర్సింగ్‌లో ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగాలు.. ల్యాబ్‌లు లేని దగ్గర పోస్టింగులు.. స్థానిక అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు సంబంధం లేకుండా నియామకాలు.. ఇదీ నల్లగొండలోని మహాత్మాజ్యోతీరావు పూలే విద్యా సంస్థల్లో ఇటీవల జరిగిన ఉద్యోగ నియామకాల తంతు. కనీసం బైపీసీ అర్హత ఉండాల్సిన నిబంధనను విస్మరించి స్థానిక ప్రిన్సిపాళ్లతో జిల్లా యంత్రాంగం చేతులు కలిపి పది, ఇంటర్ చదివిన వారికి రాష్ట్ర అధికారుల నిబంధన ప్రకారమే భర్తీ చేస్తున్నామని చెప్పి ఒక్కొక్కరి దగ్గర రెండేసి లక్షలు వసూలు చేశారనే విమర్శలను మూటగట్టుకుంది. కనీసం నోటిఫికేషన్ లేకుండా, జీఓ విడుదల చేయకుండా గతంలో ఈ గురుకుల విద్యా సంస్థలకు కేటాయించబడిన ఏజెన్సీ నిర్వాహకులకు సంబంధం లేకుండా పోస్టులు భర్తీ చేయడం విశేషం. ఈ విషయంపై విచారణ చేసి బీసీ గురుకుల యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలని అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాయి. అయితే జిల్లాలో 18 బీసీ గురుకులాలు ఉండగా, అందులో 17 ల్యాబ్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులను భర్తీ చేసిన అధికారులు మాత్రం మాకు సంబంధం లేదు, అంతా హెడ్ ఆఫీస్ నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారమే చేశామని చెప్పి చేతులు దులుపుకోవడం గమనార్హం.

నోటిఫికేషన్ లేకుండా భర్తీ..

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను వసతి సౌకర్యంతో ఇవ్వాలనే ఉద్దేశంతో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాల విస్తరణ చేపట్టింది. ఇందులో భాగంగా నల్లగొండలో 18 గురుకుల విద్యాలయాలు నెలకొల్పగా, వాటిలో ల్యాబ్ అసిస్టెంట్లు17, కంప్యూటర్ ఆపరేటర్ ఒకటి కలిపి మొత్తం 18 పోస్టులను ఇటీవల భర్తీ చేశారు. సాధారణంగా పోస్టుల భర్తీ సమయంలో నోటిఫికేషన్ జారీ చేసి రోస్టర్ పద్ధతిలో ఎలాటెడ్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఇటీవల మంజూరైన 18 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ లేకుండా, కనీస అర్హత బైపీసీని విస్మరించి పది, పన్నెండు అర్హతతో భర్తీ చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్‌కు చెందిన వీఎల్ అవుట్ సోర్సింగ్ ఏజన్సీ ద్వారా స్థానిక ప్రిన్సిపాళ్ల సహకారంతో జిల్లా అధికార యంత్రాంగం ఈ పోస్టులను నిబంధనలకు విరుద్ధంగా భర్తీ చేశారనే విమర్శలు వస్తున్నాయి.

ఒక్కో పోస్టుకు రూ.లక్షలు..

గురుకుల విద్యాలయాల్లో మంజూరైన 18 అవుట్ సోర్సింగ్ పోస్టులు హెడ్ ఆఫీస్ నుంచే నియామకాలు జరిగాయని, బీసీ రీజినల్ యంత్రాంగం చెబుతున్నప్పటికీ మొత్తంగా ఆయా విద్యాలయాల ప్రిన్సిపాళ్లు, రీజినల్ యంత్రాంగం సమన్వయంతోనే భర్తీ చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. అర్హత లేని వారిని నియమించి ఒక్కొక్కరి దగ్గర రూ.రెండు లక్షల వరకు వసూలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హులైన వారికి ఇవ్వకుండా అనర్హులకు ఇవ్వడంతోపాటు కనీసం నోటిఫికేషన్ కూడా జారీ చేయకపోవడంపై నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హెడ్ ఆఫీస్ నుంచే నియామకాలు..

గురుకులాల్లో ల్యాబ్ అసిస్టెంట్ ఉద్యోగాల నియామకం తమకు సంబంధం లేదు. మొత్తం హెడ్ ఆఫీస్ నుంచే నియామకాలు జరిగాయి. విద్యాలయాల్లో పోస్టుల అవసరం ఉన్నందున త్వరగా భర్తీ చేయాల్సి ఉంది. దాంతో హెడ్ ఆఫీస్ నుంచే ఉద్యోగాల భర్తీ జరిగింది.

–షకీనా, బీసీ గురుకుల ఆర్సీఓ, నల్లగొండ

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

- అధికారుల అవగాహన సమావేశంలో అడిషనల్ కలెక్టర్

నార్కట్‌పల్లి, మార్చి 21 : రాబోయే లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్) పూర్ణచంద్ర అధికారులకు సూచించారు. గురువారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గంలోని తాసీల్దార్లు, ఎంపీడీఓలు, సెక్టార్ అధికారులతో ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా జరిగేటట్లు బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఈవీఎంలపై సైతం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న అదనపు కలెక్టర్, హాజరైన అధికారులు

ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ : త్వరలో జరుగనున్న లోక్‌సభ ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ శ్రీనివాస్‌రావు సూచించారు. గురువారం పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్ హాల్‌లో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఎన్నికల అధికారులతోపాటు 264 పోలింగ్ కేంద్రాల బీఎల్ఓలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 85ఏండ్లు దాటిన వృద్ధుల వివరాలతోపాటు దివ్యాంగుల వివరాలను సేకరించి వారు ఇంటి వద్దనే ఓటు వేసేందుకుగానూ ఫారం-12డీని వారి నుంచి స్వీకరించాలన్నారు. రూట్ అధికారులు, తాసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఆర్ఐలు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

ఇంటర్ మూల్యాంకనం అస్తవ్యస్తం..!

- సీనియర్స్‌కు ప్రాధాన్యత కరువైందని రెగ్యులర్ లెక్చరర్ల ఆవేదన
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ సంఘం

రామగిరి, మార్చి 21: గతేడాది ఇంటర్మీడియట్ మూల్యాంకనంలో జరిగిన తప్పులతో విద్యార్థులు నష్టపోయిన సంగతి తెలిసిందే. అదే తీరు మళ్లీ జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్మీడియట్ జవాబుపత్రాల మూల్యాంకనంలో చోటుచేసుకుంటుందని పలువురు ప్రభుత్వ జూనియర్ కళాశాలల సీనియర్ రెగ్యులర్ అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు రెగ్యులర్ అధ్యాపకులకు వాల్యుయేషన్‌లో ప్రాధాన్యం కల్పించకుండా డీఐఈఓ మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న టీచర్లకు ప్రాధాన్యం కల్పించి మూల్యాంకనంలో తప్పులు జరిగేలా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ డీఐఈఓపై గురువారం కలెక్టర్ దాసరి హరిచందనకు ఫిర్యాదు చేశారు. దాంతో నల్లగొండలోని కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్ మూల్యాంకనం తప్పిదాలు బహిర్గతమయ్యాయి.

మూల్యాంకనం విధుల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న గెజిటెడ్ రెగ్యులర్ అధ్యాపకులకు సీఈ(చీఫ్ ఎగ్జామినర్)గా, మోడల్స్ స్కూల్స్, గురుకులాల్లో పని చేస్తున్న నాన్‌గెజిటెడ్ అధ్యాపకులకు ఏఈ(అసిస్టెంట్ ఎగ్జామినర్)గా అవకాశం కల్పించాలని కోరారు.

రూ.10 లక్షల పట్టివేత

నార్కట్‌పల్లి, మార్చి 21 : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పోలీసులు తనఖీలను ముమ్మరం చేశారు. గురువారం మండల కేంద్రంలో తనిఖీలు నిర్వహించగా ఒక వ్యక్తి కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.10 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యాచకుడు మృతి

నార్కట్‌పల్లి, మార్చి 21 : రోడ్డు ప్రమాదంలో యాచకుడు మృతి చెందాడు. ఈ సంఘటన జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 55 నుంచి 60 ఏండ్ల వయసు గల యాచకుడు రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా హైదరాబాద్ నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న లారీ వేగంగా ఢీకొట్టింది. దాంతో యాచకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని నల్లగొండ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీకొని వృద్ధురాలు..

మిర్యాలగూడ రూరల్, మార్చి 21 : లారీ ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలం పరిధిలోని అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై బుధవారం రాత్రి జరిగింది. రూరల్ ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాలు.. మిర్యాలగూడ మండలం రాంనగర్ కాలనీకి చెందిన దేవులపల్లి లక్ష్మమ్మ(65)గూడూరు సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలకు హాజరై గ్రామంలోని తన మనుమరాలు ఇంటికి రోడ్డు వెంట నడ్చుకుంటూ వెళ్తుండగా హైదరాబద్ నుంచి చెన్నై వెళ్తున్న లారీ లక్ష్మమ్మను వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి మేనల్లుడు పెద లింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు రజాకార్ విజయోత్సవ యాత్ర

చిట్యాల, మార్చి 21 : పట్టణంలోని సుజన థియేటర్‌లో 2వ వారం విజయవంతంగా ప్రదర్శించబడుతున్న రజాకార్ సినిమా అఖండ విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం వియోత్సవ యాత్ర నిర్వహించనున్నట్లు సినిమా దర్శకుడి బాల్య స్నేహితులు తెలిపారు. ఈ యాత్రలో నటులు అనసూయ, ఇంద్రజ, ప్రేమతోపాటు చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, దర్శకుడు యాట సత్యనారాయణ పాల్గొంటారని థియేటర్ మేనేజర్ చావా ప్రసాద్, రామక్రిష్ణ తెలిపారు.

నార్కట్‌ఫల్లి : పోషణ్ పక్షోత్సవంలో పాల్గొన్న అంగన్‌వాడీలు

చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలి

పోషణ్ పక్షోత్సవంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు

త్రిపురారం, మార్చి 21 : ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఫరీదా బేగం సూచించారు. పోషణ పక్షంలో భాగంగా గురువారం మండలంలోని అంజనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసంతోపాటు అన్నప్రాసన చేయించారు. అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, మమత, వసంత, ఆయా తిరుపతమ్మ, గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

చందంపేట : గర్భిణులు, బాలింతలు పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలను తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రసన్నకుమారి సూచించారు. గురువారం మండలంలోని నేరుట్లతండా అంగన్‌వాడీలో నిర్వహించిన పోషణ పక్షంలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ శారద, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : పౌష్టికాహారంతో ఆరోగ్యంగా ఉండవచ్చని సీడీపీఓ మమత అన్నారు. పట్టణంలోని ఇస్లాంపూర్ అంగన్‌వాడీలో పౌష్టికాహారంపై ఏర్పాటు చేసిన అవగాన సమావేశంలో ఆమె మాట్లాడారు. సూపర్‌వైజర్ మాధవి, టీచర్లు లక్ష్మి, పద్మజాదేవి, షహీన్, యాదమ్మ, రషీదా, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల పరిధిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ వంటలు, తృణధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణులకు సీమంతం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలోని ముకుందాపురం అంగన్‌వాడీలో పోషణ పక్షత్సవం నిర్వహించారు. అనంతరం సెక్టార్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మణెమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ కొండల్‌రావు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- డీఎంహెచ్ఓ కొండల్‌రావు

మాడ్గులపల్లి, మార్చి 21 : ప్రజలు తమ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్ఓ కొండల్‌రావు సూచించారు. గురువారం మండలంలోని ఇందుగుల గ్రామాన్ని సందర్శించి మాట్లాడారు. గ్రామంలోని ప్రజలు జ్వరం, ఒంటినొప్పులతో బాధపడుతుండడంతో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. గ్రామంలో తాగునీటి శాంపిళ్లను సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, డీఎంఓ దుర్గయ్య, డాక్టర్లు రాజేశ్, ఇక్తియార్, ఫిర్దోస్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్‌ను ప్రకటించకపోవడం బాధాకరం

- బీఆర్ఎస్ నాయకుడు చెర్కు లింగంగౌడ్

మాట్లాడుతున్న లింగంగౌడ్

మర్రిగూడ, మార్చి 21 : కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తుల అభివృద్ధిని విస్మరించిందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెర్కు లింగం గౌడ్ ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్లు గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో 45 లక్షల మంది గౌడ కులస్తులు ఉన్నారని, వారిలో వేల మంది కల్లు గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఒకేరోజు ముగ్గురు గీత కార్మికులు చనిపోయారని, వారికి ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్ ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన గీత కార్మికుడి కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ.25వేల ఆర్థిక సాయంతోపాటు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకుందని పేర్కొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం : ఎస్ఐ

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ సతీశ్

చందంపేట, మార్చి 21 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని చందంపేట ఎస్ఐ సతీశ్ అన్నారు. గురువారం మండలంలోని పోలేపల్లి స్టేజీ వద్ద పార్వతి పుత్ర హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగాల హరీశ్‌చారి, రామకృష్ణ, రమేశ్, నరేశ్, విశ్వనాథం, చారి, సతీశ్, బ్రహ్మచారి, సీతారామచారి, శ్రీను, యుగేంధర్, జనార్దన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

శంకర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు పరిపూర్ణం

స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

నల్లగొండ సిటీ, మార్చి 21 : కనగల్ మండలంలోని రేగట్టెలో గల భవానీ శంకర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. చివరి రోజు అగ్నిగుండాలు నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివసత్తుల విన్యాసాలు, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంజి చంద్రమౌళి, కార్యదర్శి దొమ్మాట అంజయ్య, కోశాధికారి కర్నాటి శ్రీనివాసులు, కుమార్, రవి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ సుమన్

నల్లగొండ రూరల్, మార్చి 21 : గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మనిమద్దె సుమన్ సూచిచంఆరు. గురువారం నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. భూగర్భజలాలు అడుగంటడంతో నిత్యం మోటార్లు కాలిపోతున్నాయని, వాటిని వెంటనే బాగు చేయించి నీటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ ముజీబుద్దీన్, సూపరింటెండెంట్ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు, ఎంపీటీసీలు పాల్గ